విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ.30-12-2017.

# <u>రాజమండ్రిలో జరిగన ఫారుక్ హత్య కేసులో నగర పోలీస్ కమీషనర్‌గారిని కలిసిన విజయవాడ ముస్లీమ్ మత పెద్దలు</u>

ది.30.12.2017వ తేది విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారిని విజయవాడలోని ముస్లీమ్ మత పెద్దలు కలిసి ది.29.12.2017వ తేదిన రాజమండ్రిలోని లాలాచెరువు బత్తిన నగర్ నురాని మసీదులో జరిగిన హత్యా నేరంలోని నిందితులను త్వరిత గతిన పట్టుకుని భాదితులనకు న్యాయం జరిగేలాగ చూడాలని మరియు విజయవాడలోని అన్ని మసీదులందు సి.సి కెమారాలు ఏర్పాటు చేయవలసిందిగా మెమొరాండం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ మతసామరస్యంతో వ్యవహరించి ప్రజలందరి సహకారంతో విజయవాడలో ఎటువంటి సంగటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని మరియు హత్య చేసిన వారిని పట్టుకుని వారు ఎంతటివారినైనా చట్ట ప్రకారం శిక్షించేవిదంగా తగుచర్యలు తీసుకుంటామని వారికి తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి బ్రహ్మారెడ్డి ఐపిఎస్, డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీ రమేషబాబు గారు మరియు విజయవాడ ముస్లీమ్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

--xx--